## అల్లే రమేష్ బెస్ట్ సుమన్ మాస్టర్స్ అవార్డ్.

**-మార్షల్ ఆర్ట్స్‌లో ఉత్తమ గురువుగా ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ ఫౌండర్ కోచ్ అల్లే రమేష్**




కోరుట్ల జూలై 07 (వుదయం ప్రతినిధి) హైదరాబాద్ లో జూలై 6వ తేదీన సుమన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పురస్కార కార్యక్రమంలో ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ కోచ్ అల్లే రమేష్ ని బెస్ట్ సుమన్ మాస్టర్స్ అవార్డు తో సత్కరించారు మార్షల్ ఆర్ట్స్ లో ఆయన చేసిన అపూర్వ సేవలు శిష్యుల మానసిక శారీరక వికాసానికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తించి ఈ పురస్కారం అందజేశారు ఈ అవార్డు సందర్భంగా అకాడమీ చైర్మన్ డాక్టర్ కృష్ణ అధ్యక్షులు దుర్గప్రసాద్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ మనసును స్థిరంగా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు ఉపకరిస్తుంది ఇది మంచి గుణాలను పెంపొందించడమే కాకుండా వివిధ మార్షల్ ఆర్ట్స్ శైలుల మధ్య మంచి సంబంధాలను కూడా అభివృద్ధి చేస్తుంది రమేష్ ఈ విలువలను తన శిక్షణలో కచ్చితంగా అమలు పరుస్తున్నారని ప్రశంసించారు ఈ అవార్డు రమేష్ విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చి మరిన్ని విజయాలను అందించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలన.

**-జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

**-బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.**



జగిత్యాల జూలై 07 (వుదయం ప్రతినిధి) ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి.

**-ప్రజావాణి ఫిర్యాదులు :39**

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత**





జగిత్యాల జూలై 07 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత సంబంధిత అధికారులను ఆదేశించారుసోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు వినతులను జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత స్వయంగా స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 39 పిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి మధుసూదన్ మెట్పల్లి రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాస్ వివిధ జిల్లా అధికారులు తహసీల్దర్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.



ఖానాపురం జులై 7 (వుదయం ప్రతినిధి): మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాజీ ఎంపీపీ తక్కళ్లపెల్లి రవీందర్ రావు తండ్రి తక్కళ్లపెల్లి ఆగరావు(87) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పోడుకుగంటి మధుసూదన్ రావు,నాయకులు బిక్కి మురళి, పరిటాల నాగేశ్వర్ రావు, ప్రవీణ్ రావు, పల్సర్ రమేష్ పూలియానాయక్, ప్రభాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు బండి రవి, గుగులోతు రాజునాయక్, బొమ్మగాని నవీన్ గౌడ్ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల పెన్నిధి ముఖ్య మంత్రి సహాయ నిధి.



కుత్బుల్లాపూర్, జులై 7,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన 2,10,500/ - రూపాయల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కు చెందిన ఐదుగురు -5 లబ్ధిదారులకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్, పెద్దిరెడ్డి సుజాత చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు.

**-స్కూల్ విద్యార్థులు డిఆర్సిసి సందర్శన.**



కోరుట్ల జూలై 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో నలంద స్కూల్ విద్యార్థులను కోరుట్ల మున్సిపల్ పరిధిలోని డిఆర్సిసి (డ్రై రీసోర్స్ కలెక్షన్స్ సెంటర్) నీ సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులకు తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలియజేస్తూ తడి చెత్త నుండి ఎరువుల తయారీ గురించి పొడి చెత్తను డిఆర్సిసి లో ఏ విధంగా వేరు చేస్తారు పొడి చెత్తను రీసైక్లింగ్ కు ఏ విధంగా పంపిస్తారు అనే విషయం పై మున్సిపల్ కమిషనర్ రవీందర్ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్ టీఎంసి శ్రీరామ్ మెప్మా సిబ్బంది జక్యోద్దీన్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శన.

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల జూలై 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అల్లమయ్య గుట్ట వద్ద గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సందర్శించారు పాఠశాలలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆరా తీశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ లో చేరిన మైనారిటీ సోదరులు.

**-పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే సంజయ్**



కోరుట్ల జూలై 07 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 21వ వార్డు బిలాల్ పుర కు చెందిన సుమారు 100 మంది మైనార్టీ సోదరులు సోమవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ పలువురు మాజీ కౌన్సిలర్లు భారత రాష్ట్ర సమితి వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

## పెద్దపూర్ గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ.

**-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



మెట్ పల్లి జూలై 07 (వుదయం విలేఖరి) మెట్ పల్లి మండలం పెద్దపూర్ గ్రామంలోని గురుకుల పాఠశాలను సోమవారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆకస్మిక తనిఖీ చేశారు పాఠశాల పరిసరాలు తరగతి గదులను పరిశీలించారు పాఠశాల విద్యార్థులు హాజరు వివరాలు తెలుసుకున్నారు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు సీజనల్ వ్యాధుల కాలం అయినందున పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లి భీమారం మండలాల్లో పలు అభివృద్ధి పనులను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం.

**-పెండింగ్ పనులను స్వతరమే పూర్తి చేయండి.**

**-కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**





జగిత్యాల జూలై 07 (వుదయం ప్రతినిధి) పలు అభివృద్ధి నిర్మాణాల సీసీ రోడ్స్ డబుల్ రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్న జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సోమవారం జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి భీమారం మండలంలో ఈజీఎస్ ఎంపీ ల్యాడ్స్ నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు కల్వకోట గ్రామంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం లో భాగంగా దమ్మన్నపేట నుండి కాచారం వరకు నిర్మిస్తున్న రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించారు వెంకట్రావు పేట గ్రామంలోని పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మొక్కలు నాటారు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి బండి సంజయ్ కుమార్ పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పట్టుకొమ్మలని దానిలో భాగంగా ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా ఎంపీ నిధుల ద్వారా సీసీ రోడ్స్ లకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ రావు కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జీవాకర్ రెడ్డి ఈపిఆర్ ఇంజనీరింగ్ అధికారి లక్ష్మణరావు మేడిపల్లి భీమారం తాహసిల్దార్లు మునిందర్ రవి కిరణ్ ఎంపిడిఓలు సంబంధిత అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పోరండ్ల గ్రామ విద్యార్థులు.

**-ఐఐఐటీలో ఉత్తమ ఫలితాలు సాధించిన పోరండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు.**

**-విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్**



జగిత్యాల జూలై 07 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు బోధనపు అంకిత గుర్రం కీర్తన ఓదెల కావేరీ లు 10వ తరగతి లో అత్యధిక మార్కులు సాధించి ఐఐఐటి బాసర యందు సీటు సాధించగా జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని సోమవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలువగా విద్యార్థినులను ఉపాధ్యాయులను అభినందించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు వచ్చే విద్యా సంవత్సరం మరింత మంది అర్హత సాధించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించటానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యార్థులకు బోధనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉపాధ్యాయులను నియమించామని ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్ చేపట్టడం జరిగిందన్నారు దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని నిధుల మంజూరు తో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధిస్తూ మంచి స్థానం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్ననన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రామ్ మనోహర్ రావు ఉపాధ్యాయులు వేముల రాంరెడ్డి పిడి శ్రీమతి జమున తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## క్షణ మాత్ర అనుభూతే బ్రహ్మానందం.

**-బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ**




కోరుట్ల జూలై 07 (వుదయం ప్రతినిధి) భగవంతుని దర్శనం చేసుకున్నప్పుడు ఆ క్షణంలో కలిగే అనుభూతే బ్రహ్మానందం అని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో 'శ్రీ నారద మహా పురాణ సప్తాహం' 4వ రోజు సోమవారం వైభవంగా జరిగింది సమితి ఉపాధ్యక్షులు డాక్టర్ వేముల ప్రభాకర్ డాక్టర్ అరుణ దంపతులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ శక్కరి వెంకటేశ్వర్ దంపతులు గురు వందనం చేశారు ప్రవచనంలో భాగంగా భగవత్ దర్శనానికి వెళ్ళినప్పుడు అప్పటి వరకు మనసులో ఉన్న ఆలోచనలన్నీ దూరమై దైవ దర్శనం కాగానే ప్రత్యేక అనుభూతి పొందుతామన్నారు అలా క్షణ మాత్రం కలిగిన అనుభూతి శాశ్వతంగా కావాలని కోరడంతోనే బ్రహ్మ మానస పుత్రునిగా నారద మహర్షి అవతరించాడని వివరించారు నాస్తికులకు వ్యసనపరులకు మనం దూరంగా ఉండాలని వారు తమ ఆలోచనలు వాదనలతో మనల్ని కూడ చెడగొట్టే అవకాశం ఉంటుందన్నారు మన దైనందిన జీవితంలో పరపతి రికమండేషన్ డబ్బు ఉపయోగించి అన్ని పనులు చేసుకోవచ్చు కానీ ఆ పరమాత్మున్ని మాత్రం మనం చేసిన పుణ్య ఫలంతోనే సాధించుకోగలమని డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు ఈకార్యక్రమంలో సమితి అధ్యక్షులు మంచాల జగన్ ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్ కన్వీనర్ మోటూరి రాజు నిర్వాహకులు భోగ శ్రీధర్, చౌడారపు శ్రీనివాస్ వొటారి చిన్న రాజన్న ఎనుగందుల శ్రీనివాస్ రుద్ర సుధాకర్ పడిగెల పవన్ వనపర్తి చంద్రం కంటాల రవీందర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కోలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు.



కుత్బుల్లాపూర్, జులై 7,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కోలన్ వీరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఐ ఎన్ టీ యు సి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేయించి శాలువాలతో, గజమాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేసారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడప గడపకు తీసుకెళ్ళండి



ఖానాపూర్, జూలై 7(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం మండలం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.సోమవారం జన్నారం మండల కేంద్రంలోని ఆర్ఆర్ఎస్ ఫంక్షన్ హాలులో జన్నారం, దస్తురాబాద్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలకు చేసిన అభివృద్ధి గోరంత, చెప్పేదేమో కొండతా అని, ప్రజలెవరూ ఆసత్య ప్రచారాలను నమ్మొద్దని అన్నారు.గత ప్రభుత్వ హయంలో కేసీఆర్ చేసిన పాపం వల్లే నేడు రైతులకు రుణమాఫీ కాలేదన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని, అటవీ శాఖ మొత్తం కేంద్ర ప్రభుత్వ చేతుల్లో ఉ ందని, ప్రజలు అటవీ శాఖతో అనేక ఇబ్బందులను ఎదురుకుంటున్నారని,బీజేపీ ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు.స్థానిక సంస్థల ఎన్నికల కాంగ్రెస్ పార్టీ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జన్నారం, దస్తురాబాద్ మండలాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి నృసింహుని కల్యాణ వేదిక వద్ద ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

-మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ కుమార్



ధర్మపురి జులై 07(వుదయం విలేకరి):పట్టణంలోని స్థానిక బ్రాహ్మణ సంఘం వద్ద గల శ్రీ లక్ష్మీ నృసింహుని వారి కళ్యాణ వేదిక కు ప్రహరీ నిర్మాణానికి సోమవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూగత కొన్ని నెలల క్రితం ఆలయ అర్చకులు అధికారుల సూచనల మేరకు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని స్థానిక బ్రాహ్మణ సంఘం వద్ద గల శ్రీ సచ్చిదానంద స్వామి వారి స్థ లంలో ఘనంగా నిర్వహించడం జరిగిందనీ,అట్టి స్థలం విషయంలో కూడా సచ్చిదానంద స్వామి వారికి వేరేదగ్గర స్థలాన్ని కేటాయించి కళ్యాణం జరిగిన స్థలంలో కల్యాణ మండపం ఏర్పాటు చేసి చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి వారిని కోరినప్పుడు స్వామి వారు కూడా సానుకూలంగా స్పందించి ఒప్పుకోవడం జరిందని, ఇట్టి కళ్యాణ స్థలాన్ని ఎల్లప్పుడూ పవిత్రంగా ఉంచే విధంగా చుట్టు ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభించడం జరుగుతుందని,ఒక అన్నదాన సత్రం ఏర్పాటు కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్,చైర్మన్ జక్కు.రవీందర్, నాయకులు సంగనభట్ల దినేష్, వేముల. రాజేష్, చిపిరిశెట్టి. రాజేష్, రాందేని. మొగిలి, సుముఖ్, వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ , ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసచార్యులు, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల. శ్రీనివాసచార్యులు, ధర్మకర్తల మండలి సభ్యులు,అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు

-లయన్స్ క్లబ్ 320జి దశాబ్ది ఉత్సవాలు విజయవంతం



ధర్మపురి జులై 07(వుదయం విలేకరి): ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 320 జి దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా డిస్టిక్ గవర్నర్ కోదండరాం ఆదేశాల మేరకు ధర్మపురి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్స్ డే, ఫార్మర్స్ డే సందర్భంగా గర్ల్స్ హై స్కూల్,ప్రభుత్వ హై స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమ తులు అందజేశారు.దశాబ్ది ఉత్సవాలు విజయవంతగా ముగిసాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్, శ్రీనివాస్,ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్, సెక్రెటరీ సర్జారావు, కోశాధికారి పప్పుల శ్రీనివాస్,జోనల్ చైర్ పర్సన్ పిన్న శ్రీనివాస్ లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కట్ట శ్రీహరి, క్లబ్ ఎల్ సి ఎఫ్ రాపర్తి నరసయ్య, అప్పల లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు

-బండి.మురళి ని పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల



ధర్మపురి జులై 07(వుదయం విలేకరి):ధర్మపురి పట్టణం వాస్తవ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బండి మురళి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసు కున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఘనంగా ఎంఆర్పీఎస్1వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



బెల్లంపల్లి, 07 (వుదయం ప్రతినిధి) ఎంఆర్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తాండూర్ మండల వ్యాప్తంగా వేడుకలను మండల ఇన్చార్జి ఆయిల్ల గణేష్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గోగర్ల కిరణ్ రేచిని రాహుల్ కాసిపేట కృష్ణ కుసనపల్లి లక్ష్మణ్ ఆనంద్ సంతోష్ కుమార్,పులగం రవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగయ్యను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి.



పరకాల జులై 7 (వుదయం ప్రతినిది): కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతూ ప్రయివేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న పరకాల మండలం నాగారం గ్రామ వాస్తవ్యులు పరకాల సొసైటీ చైర్మన్ గుండెబోయిన నాగయ్య ని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా నాగయ్య ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులను కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల అధ్యక్షులు,మాజీ వైస్ ఎంపిపి చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు ఉ న్నారు.

# వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేత



జన్నారం,జూలై 7(వుదయం విలేకరి) వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేసి మంచి మనసు చాటుకున్నారు గల్ఫ్ కార్మికులు.జన్నారం మండలంలోని పోన్కల్ గ్రామానికి చెందిన రాజ్ కుమార్ కు గత కొద్ది రోజుల క్రితం యాక్సిడెంట్ జరుగగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సభ్యులు సోమవారం రోజున రాజ్ కుమార్ కుటుంబ సభ్యులకు పదిహేను వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకుడు రాజుగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీం, మండల ప్రధాన కార్య దర్శి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ జూలై 07 (వుదయం ప్రతినిధి) సోమవారం నాడు మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డ్ లో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నివాస అవసరాలను తీర్చే దిశగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంగా ఈ కార్యక్రమం జరిగిందని అన్నారుఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ శ్రీను ,నిజాం , మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజశేఖర్,మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఎస్సై 2 బాధ్యతలు స్వీకరణ మిర్యాల రవీందర్



ధర్మపురి: జూలై 06( వుదయం విలేకరి): ధర్మపురి రెండవ ఎస్సైగా మిర్యాల రవీందర్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీక రించారు. 2024 బ్యాచ్కు చెందిన రవీం దర్ కుమార్ ధర్మపురి ఠాణాలో ఎస్సై 2 గా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ధర్మపురి సిఐ రాం నర్సింహ రెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్, రవీందర్ కుమార్ ను అభినందించి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రవీందర్ కుమార్ పూల మొక్కను అందించారు.

# ప్రమాదవశాత్తు గాయపడిన బిఆర్ ఎస్ నాయకులు.

-ఇందారపు.రామన్న ను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర



ధర్మపురి జులై 07(వుదయం విలేకరి): ధర్మపురి పట్టణ వాస్తవ్యులు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ ఇందారపు రామన్న ఇటీవలే ప్రమాద వశాత్తూ గాయపడగా వారిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,నాయకులు పరామర్శించారు. ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసు కున్నారు.

# నర్సంపేటలో గుండెబోయిన కొమురయ్య సంతాప సభ.

బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు.





నర్సంపేట జూలై 07(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని వానవి కళ్యాణ మండపంలో కార్మిక ఉద్యమ నాయకుడు గుండెబోయిన కొమరయ్య సంతాప సభ బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అధ్యక్షతన నిర్వహించినారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ అనేక సమ్మెలు పోరాటాలు నిర్వహించిన దాంట్లో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేసిన వ్యక్తి కొమరయ్య అని ఆయన జీవితం ఈ తరం కార్మిక నాయకులకు ఆదర్శమని వారి ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలంటే ఇప్పుడు కార్మిక వర్గ హక్కుల పై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టడం నిజమైన నివాళులని జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె లో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి పలికి 10 గంటల పని విధానం తీసుకురావడానికి జీవో నెంబర్ రెండును తీసుకోవచ్చిందని దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏ ఎఫ్ టి యు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి సివిల్ సప్లై హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు అమాలి శ్రీనివాస్ తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరు లక్ష్మీనారాయణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్,%దీ=ూ% పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ గుంపల్లి మునీశ్వర్ ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ సిఐటియు జిల్లా నాయకులు హనుమకొండ శ్రీధర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్క పెల్లి రమేష్ ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత టిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి వెన్నముద్దల శ్రీధర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్ రిక్షా యూనియన్ గౌరవాధ్యక్షులు మేడిద శ్రీనివాస్ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర సభ్యులు గడ్డం సమ్మయ్య బానిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు రుద్రారపు పైడయ్య హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షుడు వడిచెర్ల శ్రీనివాస్ డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్ గాండ్ల రాములు మంద మల్లయ్య జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలి...

: ప్రజానాయకుడు ఆకుల సతీష్



కుత్బుల్లాపూర్, జులై 7,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో పార్కులు, ప్రభుత్వ స్థలాలు, చెరువులు, రోడ్లు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలను పూర్తి ఆధారాలతో నిర్మాణాలపై చర్యలు తీసుకొని, ప్రజాస్తులను కాపాడాలని ప్రస్తుతం నిజాంపేట్ మున్సిపల్ కమిషనకు పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా, షోకాస్ నోటీసులు జారీచేసి చర్యలు తీసుకోకుండా అక్రమార్కులకు సహకరించడంపై ప్రస్తుత కమిషనర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) రాధిక గుప్తాకు ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్లో ప్రజలకు చెందిన ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు రోడ్ల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రస్తుత కమిషనర్ కు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం అని బాచుపల్లి బంధం కుంటలో విజన్ కన్స్ట్రక్షన్ చెరువులో తప్పుడు అనుమతులు తీసుకోవడం కాకుండా, నిర్మాణంపై ఫిర్యాదు మేరకు నోటీసులు ఇచ్చి ఆరు నెలలు గడిచిన చర్యలు శూన్యం అని, నిజాంపేట్ శ్రీనివాస్ నగర్ కాలనీ మాస్టర్ ప్లాన్ రోడ్లో సర్వే నెంబరు 191 ప్రభుత్వ భూమిలో అనుమతులు రద్దు చేయాలని ఫిర్యాదుపై ప్రగతి నగర్ సాయి లక్ష్మీ లేఔట్ సర్వే నెంబర్ 183 లో పార్కు స్థలంలో(1800 స్క్వేర్ యార్డ్స్) లోకల్ నిర్మాణ అనుమతులు ఇవ్వడానికి ప్రయత్నం చేయడం, రేణుక ఎల్లమ్మ కాలనీలో సర్వే నెంబర్ 486 రోడ్ ఆక్రమించుకున్న నిర్మాణానికి నోటీసులు ఇచ్చి 4 నెలలుగా చర్యలు తీసుకోకపోవడం, రోడ్డు ఆక్రమించుకొని గేటు నిర్మాణం, ప్రగతి నగర్ సర్వే నెంబర్ 141 లో అనుమతి తీసుకొని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లు 142 నందు నిర్మాణంపై అనుమతులు రద్దు చేయాలని, బాచుపల్లి బ్లాక్ డైమండ్ కాలనీలో రెండు పార్కుల కబ్జాలపై సాయి నగర్ ఫ్రీడమ్ పార్క్ ఆక్రమణ అక్రమ నిర్మాణాలపై ప్రస్తుత కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కాకుండా అక్రమ నిర్మాణదారులకు సహకరించడంపై తక్షణమే ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజాఆస్తుల్లో అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకుని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, తిలోక్ తదితరులు పాల్గొన్నారు.

# కత్తి వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల జూలై 07 (వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం హైదరాబాదులోని గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ఎన్నికల పరిశీలకులు కత్తి వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు వెంకటస్వామి తో కాంగ్రెస్ పార్టీ సంస్థ గత వ్యవహారాలపై చర్చించారు

# ఇరువురి మృతదేహాలను సందర్శించిన ఉమ్మడి వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నడిపెల్లి.



ఖానాపురం జూలై 07(వుదయం ప్రతినిధి): ఖానాపురం, నల్లబెల్లి మండలాలకు చెందిన ఇరువురు వెలమ కులస్తులు తక్కల్లపెల్లి ఆగరావు (87), నేలవెల్లి జానయ్య (90) అనారోగ్యంతో మృతి చెందగా ఇరువురి మృతదేహాలను ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వర్ రావు సందర్శించి మృతదేహాలపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రావ్, ఈసీ మెంబర్లు గుజ్జ గోపాల్ రావు, గండ్ర గోపాల్ రావు, రామ్మోహన్ రావు, నారాయణరావు, నర్సంపేట డివిజన్ వెలమ పరపతి సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి తక్కలపల్లి సంపత్ రావు, కోశాధికారి తక్కలపల్లి ప్రవీణ్ రావు,గౌరవ అధ్యక్షుడు నడిపల్లి రాజేశ్వర్ రావు, సలహాదారులు సభ్యులు పోల్సాని రవీందర్ రావు, పల్లెల్ల సోమేశ్వర్ రావు, తక్కలపల్లి గవస్కర్ రావు, హనుమంతరావు, దేవేందర్ రావు, గండ్ర రాజు, అడ్డూరి మోహన్ రావు, కొలుకూరి రవి, తక్కలపల్లి కర్ణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.